ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

5



పార్వతీపురం మన్యం

జిల్లా వార్తలు

ఆదివారం 28 జూలై 2024

'బీహెచ్ సిరీస్ వాహనదారులు పన్ను చెల్లించాలి'

పార్వతీపురం రూరల్, జూలై 27 : జిల్లాలో బీహెచ్ సిరీస్ రిజిస్ట్రేషన్ నెంబర్లతో ఉన్న వాహనదారులు తక్షణమే పన్ను చెల్లించాలని జిల్లా రవాణాశాఖాధికారి ఎం.శశికుమార్ శనివారం ఓ ప్రకటనలో కోరారు. బీహెచ్ రిజిస్ట్రేషన్ ఉంటే సరిపోదని.. సంబంధిత రాష్ట్రంలో పన్ను చెల్లించి మాత్రమే వాహనాన్ని వినియోగించాలని స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్ అయిన రాష్ట్రంలోనే ఆ వాహనాలను వినియోగించాలన్నారు. ఒక వేళ వేరే రాష్ట్రంలో వాడితే.. అక్కడి పన్ను విధానాన్ని బట్టి చెల్లించాల్సి ఉంటుందని సూచించారు. అపరాధ రుసుం లేకుండా పన్ను చెల్లించొచ్చని తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో విస్తృత తనిఖీలు చేపడుతున్నామన్నారు.

వానొస్తే.. అంతే!

- ఇదీ జిల్లాలో పలు ప్రభుత్వ కార్యాలయాల పరిస్థితి..
- విలువైన రికార్డులు, కంప్యూటర్లకు రక్షణ కరువు
- పూర్తిగా శిథిలావస్థకు చేరిన భవనాలు
- వాటిపై దృష్టి సారించని గత వైసీపీ ప్రభుత్వం
- మరమ్మతులకు నిధులు కూడా మంజూరు చేయని వైనం
- బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది
- ఎప్పుడు కూలుతాయో తెలియని ఆందోళనలో ప్రజలు



కూలేందుకు సిద్ధంగా ఉన్న జియ్యమ్మవలస ఎంపీడీవో కార్యాలయం



ఎంపీడీవో కార్యాలయంలో వర్షానికి టార్పాలిన్‌తో కంప్యూటర్లు కప్పిన దృశ్యం

(గరుగుబిల్లి/ జియ్యమ్మవలస)

వర్షం కురిస్తే చాలు.. జిల్లాలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు కారిపోతున్నాయి. గదుల్లో రికార్డులు, కంప్యూటర్లు తడిచిపోతున్నాయి. గత ఐదేళ్లు.. వైసీపీ ప్రభుత్వం ఇలాంటి భవనాలపై దృష్టి సారించలేదు. కనీసం మరమ్మతులకు కూడా నిధులు మంజూరు చేయలేదు. దీంతో ఆయా భవనాలు పూర్తి శిథిలావస్థకు చేరాయి. ఎప్పుడు కూలిపోతాయో తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో బిక్కుబిక్కుమంటూ అధికారులు, సిబ్బంది విధులు నిర్వర్తించాల్సి వస్తోంది. వర్షాకాలంలో వారి బాధలు వర్ణనాతీతం. వివిధ పనులపై ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చేవారు సైతం తీవ్ర భయాందోళన చెందుతున్నారు. మరోవైపు వాటి ద్వారా ప్రజలకు పూర్తిస్థాయిలో సేవలు అందడం లేదు.



శిథిలావస్థకు చేరుకున్న ఉల్లిభద్ర పశు వైద్యశాల

ఇదీ పరిస్థితి..

జిల్లాలోని గ్రామీణ పశు వైద్యశాలలు దయనీయ స్థితిలో ఉన్నాయి. కొన్నాళ్లుగా మరమ్మతులకు నోచుకోవడం లేదు. శిథిల భవనాల్లో వసతి సమస్య వేధిస్తుండడంతో వైద్యులు, సిబ్బంది విధులు నిర్వహించలేకపోతున్నారు. జిల్లాలో 38 వరకు పశు వైద్యశాలలు ఉన్నాయి. 35 గ్రామీణ ప్రాంతాల్లో, ఏడు ప్రాంతీయ కేంద్రాలు ఉన్నాయి. వీటి పరిధిలో సుమారు 2.29 లక్షలకు పైగా పశువులు, 2.7 లక్షల గొర్రెలు, సుమారు 1.73 లక్షల మేకలు, 7 లక్షలకు పైగా కోళ్లు, సుమారు 84 వేల పందులు ఉన్నాయి. అ యితే వైద్య సేవ లందించేందుకు గాను భవనాల సౌకర్యం లేదు. జిల్లాలో సుమారు 15 భవనాలకు మరమ్మతులు చేయాల్సి ఉంది.

- గరుగుబిల్లి మండలం విషయానికొస్తే.. నాగూరు, గరుగుబిల్లి, ఉల్లిభద్ర, రావివలసతో పాటు పలు ప్రాంతా ల్లో భవనాలు అత్యంత దయనీయంగా తయారయ్యాయి. పది ప్రాంతాల్లో సొంత భవనాలు లేవు. దీంతో అద్దె గృహాల్లోనే పశువైద్యశాలలను నిర్వహిస్తున్నారు.
- పార్వతీపురం మండలం ఎమ్మార్ నగరంలో భవనం శిథిలావస్థకు చేరుకుంది. మండల స్థాయి ఆసుపత్రి కావడంతో గడ్డి విత్తనాలు, మందులు, దాణా, తదితర సామగ్రిని ఇక్కడ నిల్వ చేయలేకపోతున్నారు.
- కురుపాం మండలంలో పలు పశువైద్యశాలల కిటికీలు, తలుపులకు చెదలు పట్టాయి.
- భామిని, గుమ్మలక్ష్మీపురం మండలాల్లో పశు వైద్య కేంద్రాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ప్రస్తుతానికి గుమ్మలక్ష్మీపురం పశు వైద్యశాలను శిథిలమైన తహసీల్దార్ కార్యాలయ భవనంలోనే నిర్వహిస్తున్నారు.



పశు వైద్యశాలలో చేరిన వర్షపు నీరు



ఎంపీడీవో కార్యాలయంలో పిల్లర్ ఇలా..

సిబ్బంది కొరత..

జిల్లాలో ప్రతి మండలానికి ఇద్దరేసి చొప్పున వైద్యులు ఉండాల్సి ఉన్నప్పటికీ ఒకరే విధులు నిర్వహిస్తున్నారు. కొమరాడకు సంబంధించి ముగ్గురికి ఒక్క వైద్యుడే ఉన్నారు. ప్రస్తుతం జిల్లాలో 19 మంది వైద్యులు విధులు నిర్వహిస్తున్నారు. పలు మండలాల పరిధిలో వైద్యులతో పాటు దిగువస్థాయి సిబ్బంది కొరత ఉంది. కొన్ని మండలాలకు ఇన్‌చార్జిలే దిక్కు. ఒకవైపు శిథిల భవనాలు, మరోవైపు సిబ్బంది కొరత కారణంగా పాడి రైతులకు పూర్తిస్థాయిలో సేవలు అందడం లేదు. ఇదిలా ఉండగా ప్రస్తుతం జోరుగా వర్షాలు కురుస్తుండడంతో శిథిల భవనాలు ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. దీనిపై టీడీపీ కూటమి ప్రభుత్వం, ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సి ఉంది. శిథిల భవనాలకు మరమ్మతులతో పాటు వైద్యులు, సిబ్బంది నియామకానికి చర్యలు తీసుకోవాలని జిల్లావాసులు కోరుతున్నారు.

బయటకు బాగానే ఉన్నా..

జియ్యమ్మవలస మండలంలో కొన్ని ప్రభుత్వ భవనాలు బయటకు మాత్రం బాగానే కనిపిస్తున్నాయి. వర్షం పడితే మాత్రం అధ్వానంగా మారుతున్నాయి. ప్రధానంగా ఎంపీడీవో కార్యాలయంలో దాదాపు గదులన్నీ కారిపోతున్నాయి. శ్లాబు, గోడల నుంచి నీరు కారడంతో కంప్యూటర్లపై టార్పాలిన్లు, ఫ్లెక్సీ బ్యానర్లు కప్పాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ భవనాలకు ఉన్న పిల్లర్లు దాదాపు 80 శాతం శిథిలమయ్యాయి. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి. అధికారులు, ఉద్యోగులు విధులు నిర్వర్తించలేకపోతున్నారు. ఈ భవనంలోనే ఉన్న ఉపాధి హామీ పథక విభాగం మరింత దారుణంగా ఉంది. మండల విద్యాశాఖాధికారి కార్యాలయం, పశు వైద్య చికిత్సాలయం గోడలు బీటలు వారి ప్రమాదకరంగా మారాయి. స్లాబు కూడా కొంతమేర కుంగిపోయి ఉంది.

నివేదికలు అందించాం..

జిల్లాలోని పశు వైద్యశాలల మరమ్మతులు, సిబ్బంది నియామకంపై ఉన్నతాధికారులకు నివేదికలు అందించాం. శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించాం. నిధులు మంజూరైతే పనులు ప్రారంభిస్తాం. ప్రస్తుతం ఉన్న వైద్యులతో సేవలు అందిస్తున్నాం.

-మన్మథరావు, జిల్లా పశు వైద్యాధికారి, పార్వతీపురం మన్యం

ఇసుక పూర్తిగా ఉచితం: కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

పార్వతీపురం, జూలై 27 (ఆంధ్రజ్యోతి): ఇసుక సరఫరా పూర్తిగా ఉచితమేనని కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. తవ్వకాలు, ఇతర నిర్వహణ, రవాణా ఖర్చులు మాత్రమే ప్రజలు భరించాల్సి ఉంటుందని చెప్పారు. ఇతరత్రా చెల్లింపులేవీ ఉండవని స్పష్టం చేశారు. శనివారం కలెక్టరేట్‌లో ఆయన మాట్లాడుతూ...ఎవరైనా అక్రమంగా ఇసుక తవ్వకాలు జరిపి.. రవాణా, విక్రయాలు చేస్తే.. కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే సహించ బోమని తెలిపారు. అధికారుల పర్యవేక్షణలో ఎటువంటి లోపాలు ఉండకూడదన్నారు. స్థానికంగా ఉండే ఇసుక రీచ్‌లపై ప్రభుత్వం నుంచి త్వరలోనే మార్గదర్శకాలు వస్తాయని చెప్పారు. ఇసుక రీచ్‌ల వద్ద యంత్రాలు ఉపయోగించ రాదని వెల్లడించారు. అనుమతులు లేని చోట్ల ఇసుక రీచులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వాహనాలు సీజ్ చేసి, భారీగా జరిమానా విధిస్తామని తెలిపారు. ఇసుక సరఫరా పక్కాగా జరగాలని, ప్రతి అంశానికి రికార్డులు నిర్వహించాలని ఆదేశించారు. ఉదయం ఆరు గంటల నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు ఇసుక రీచ్‌లు నిర్వహించాలని సూచించారు. జిల్లాకు అవసరమైన ఇసుక అవసరాలు గుర్తించి కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని తెలిపారు. వంశధార నది తీరంలో కొత్త ఇసుక రీచ్‌ల లభ్యతను గుర్తించాలన్నారు. భామిని మండలం కాట్రగడ్డ అను మతుల మేరకు ఇసుక తవ్వకాలు జరపాలని, నేరడి, పసుపూడి వద్ద ఇసుక రీచ్ ప్రారంభానికి చర్యలు చేపట్టాలని జిల్లా స్థాయి కమిటీ నిర్ణయించింది. ఈ సమావేశంలో జేసీ శోభిక, ఎస్పీ మాధవరెడ్డి, ఆర్డీవోలు హేమలత, వెంకటరమణ, డీపీవో సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రెన్యువల్ చేయాల్సిందే..

- సీఆర్టీల డిమాండ్ ● ఐటీడీఏ ఎదుట ఉరితాళ్లతో నిరసన

పార్వతీపురం, జూలై 27(ఆంధ్రజ్యోతి): తమను రెన్యువల్ చేయాలని సీఆర్టీలు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం పార్వతీపురం ఐటీడీఏ ఎదుట మెడకు ఉరితాళ్లు బిగించుకుని వినూత్నంగా నిరసన తెలిపారు. మొత్తంగా 206 మంది సీఆర్టీలను వెంటనే రెన్యువల్ చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చినా.. 47 మందికి ఎందుకు ఆర్డర్లు ఇవ్వలేదని ప్రశ్నించారు. గత ఐదు రోజుల నుంచి రిలే దీక్షలు చేస్తున్నప్పటికీ అధికారులు స్పందించకపోవడం దారుణమన్నారు. ఉపాధ్యాయులు లేక అనేక గిరిజన పాఠశాలలు మూతపడుతున్నాయని తెలిపారు. నూతన పీవో దీనిపై దృష్టి సారించి.. తమకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ నిరసనలో యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మురళీ మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.



యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేస్తున్న సీఆర్టీలు

కర్నూలు ట్రిపుల్ ఐటీలో

జిల్లా విద్యార్థి మృతి

- మృతుని స్వగ్రామం జియ్యమ్మవలస మండలం చినకుదమ
- శోక సంద్రంలో కుటుంబ సభ్యులు

జియ్యమ్మవలస : జియ్యమ్మవలస మండలం చినకుదమ గ్రామానికి చెందిన సాయి కార్తిక్ నాయుడు(19) శనివారం కర్నూలు ట్రిపుల్ ఐటీలో ఆత్మహత్య చేసుకున్నాడు. దీంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు శోకసంద్రంలో మునిగిపోయారు. వివరాల్లోకి వెళ్తే.. చినకుదమ గ్రామానికి చెందిన వెంకటనాయుడు, స్వర్ణలత దంపతులకు ఇద్దరు సంతానం. వారిలో కుమారుడు కార్తీక్‌నాయుడు కర్నూలు పట్టణ శివారులో జగన్నాథ గట్టు ట్రిపుల్ ఐటీ డీఎం కళాశాలలో ఈసీఈ విభాగంలో మూడో సంవత్సరం చదువుతున్నాడు. కుమార్తె పూజిత నూజివీడులో ట్రిపుల్ ఐటీలో విద్యనభ్యసిస్తోంది. కాగా గత సోమవారమే తరగుతులు ప్రారంభమవడంతో ఇంటి నుంచి కళాశాలకు వెళ్లిన కార్తిక్‌నాయుడు ముభావంగానే ఉన్నాడు. ఎవరితోనూ కలవలేదు. అందరికీ దూరంగా ఉండడంతో కార్తిక్ మానసికంగా బాధపడుతున్నట్లు తోటి విద్యార్థులు గమనించారు. కాగా శనివారం సాయంత్రం ఆ విద్యార్థి స్థానిక కళాశాల ప్రాంగణంలోనే ఉన్న వసతి గృహం తొమ్మిదో అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు హాస్టల్ వార్డెన్, కేర్ టేకర్ చెబుతున్నారు. కళాశాల యాజమాన్యం హుటాహుటిన కార్తిక్‌ను అంబులెన్స్ సాయంతో సమీపంలో ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే అప్పటికే విద్యార్థి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. దీంతో కళాశాల యాజమాన్యం , స్థానిక పోలీసులు ఈ విషయాన్ని కుటుంబ సభ్యులకు ఫోన్ ద్వారా తెలియజేశారు. దీంతో వారు ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. అయితే విద్యార్థి తల్లి ఆరోగ్యం దృష్ట్యా ఇంకా ఈ విషయం చెప్పలేదు. తండ్రి వెంకటనాయుడు మాత్రం కన్నీరుమున్నీరవుతున్నారు. ఒక్కగానొక్క కొడుకు ఇలా అర్ధాంతరంగా మృతి చెందడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. కాగా మానసిక స్థితి కారణంగానే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నట్లు సుసైడ్ నోట్ ద్వారా తెలుస్తోందని పోలీసులు అభిప్రాయపడుతున్నారు. దీనిపై ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

కుంకీలతో కట్టడి

- జిల్లాలో గజరాజుల నియంత్రణకు చర్యలు
- దీర్ఘకాలిక సమస్యపై దృష్టి సారించిన టీడీపీ కూటమి ప్రభుత్వం
- కుంకీ ఏనుగులను తెప్పించేందుకు అటవీ శాఖాధికారుల ప్రతిపాదనలు

సీతంపేట,జూలై 27 : జిల్లావాసులకు ఏనుగుల బెడద తొలగిపోనుందా..? ఆస్తి, ప్రాణ, పంట నష్టాలకు చెక్ పడనుందా.. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్య పరిష్కారం కానుందా! అంటే అవునని సమాధానమిస్తున్నారు అటవీశాఖాధికారులు.. మన్యం జిల్లాలో ఏనుగులు పంటలను నాశనం చేయడం, జనావాసాల్లోకి రావడంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో ఇటీవల అటవీ శాఖ అధికారులతో చర్చించారు. గజరాజుల గుంపును తిరిగి అడవుల్లోకి పంపేందుకు కుంకీ ఏనుగులు అవసరమని తెలిపారు. కాగా కర్ణాటకలో ఉన్న వాటి కోసం.. ఆ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి కుంకీ ఏనుగులను తెప్పించేందుకు కృషి చేస్తామని పవన్ చెప్పారు. అయితే 'మన్యం'లో విధ్వంసం సృష్టిస్తున్న గజరాజుల నియంత్రణకు రెండు కుంకీ ఏనుగులు అవసరమని జిల్లా అధికారులు స్పష్టం చేశారు. ఈ మేరకు వాటిని జిల్లాకు తెప్పించడానికి అవసరమైన నివేదికలు రూపొందించారు. ప్రభుత్వానికి కూడా ప్రతిపాదనలు పంపించారు. కాగా టీడీపీ నూతన ప్రభుత్వం ఏనుగుల సమస్యపై దృష్టిసారించడంపై జిల్లావాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఇదీ పరిస్థితి..

మన్యం జిల్లాలోకి 2007లో 11 ఏనుగులు ప్రవేశించాయి. ఒడిశా రాష్ట్రం లఖేరీ అడవుల నుంచి సీతంపేట, భామిని మండలాలకు చేరుకున్నాయి. అప్పటి నుంచి వేల ఎకరాల్లో పంటలు, పదుల సంఖ్యలో ప్రాణనష్టం జరిగిందని చెప్పొచ్చు. ఏనుగుల దాడిలో అటవీశాఖకు చెందిన ట్రాకర్లు కూడా మృత్యువాత పడ్డారు. ప్రస్తుతం జిల్లాలో గరుగుబిల్లి, కొమరాడ, జియ్యమ్మవలస, కురుపాం మండలాల్లో ఆరు, సీతంపేట , భామిని సరిహద్దుల్లో మరో నాలుగు గజరాజులు సంచరిస్తున్నాయి. పగలంతా పంట పొలాలు, తోటల్లో సంచరించే ఏనుగులు.. రాత్రి వేళల్లో జనావాసాల్లోకి వస్తున్నాయి. దీంతో జిల్లావాసులు హడలెత్తిపోతు న్నారు. నిత్యం బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీయాల్సి వస్తోంది. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియక తీవ్ర భయాందోళన చెందుతున్నారు. గజరాజులు ప్రధాన రహదారులపై కూడా సంచరిస్తుండడంతో తరచూ ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. వాహనదారులు, ప్రయాణికులు ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని రాకపోకలు సాగించాల్సి వస్తోంది.

ఏనుగుల మృత్యువాత..

మన్యం జిల్లాలో ఏనుగుల సంరక్షణ చర్యలు కొరవడ్డాయని చెప్పొచ్చు. గత వైసీపీ ప్రభుత్వం దీనిపై దృష్టి సారించలేదు. భామిని మండలంలో నాలుగు ఏనుగులు విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందాయి. గతంలో లఖేరీ అడవులకు తరలిస్తుండగా రెండు ఏనుగులు చనిపోయాయి. గరుగుబిల్లి మండలంలో అనారోగ్యంతో ఒక ఏనుగు, వీరఘట్టం మండలం కుంబిడి ఇచ్చాపురంలో రెండు ఏనుగులు మృతి చెందాయి. ఒంటరి ఏనుగు జాడ కనిపించడం లేదు.

నియంత్రణకు చర్యలు

ఏనుగులను నియంత్రించడం అటవీశాఖకు కష్టతరంగా మారింది. సరిహద్దులో ఉన్న ఒడిశా అటవీ ప్రాంతానికి వాటిని తరలించడానికి అధికారులు ప్రయత్నించారు. అయితే ఆ రాష్ట్ర అటవీ శాఖ సిబ్బంది నుంచి వ్యతిరేకత రావడంతో ఏనుగులు తరలింపు నిలిచిపోయింది. గత వైసీపీ ప్రభుత్వం ఎలిఫెంట్ జోన్ అంటూ హడావుడి చేసి.. ప్రకటనలకే పరిమితమైంది. మరోవైపు ఏనుగులు జనావాసాల్లోనే యథేచ్ఛగా తిరుగుతూ ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయి. పంటలను ధ్వంసం చేసి రైతులకు తీరని నష్టాన్ని మిగులుస్తున్నాయి. అయితే ఈ సమస్యలన్నింటినీ ఇటీవల అటవీ శాఖాధికారులు సర్కారు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఏనుగులను నియంత్రించి... దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం చూపాలని టీడీపీ ప్రభుత్వం భావిస్తోంది. దీనిలో భాగంగా రెండు కుంకీ ఏనుగులను జిల్లాకు తెప్పించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఈ విషయమై అటవీశాఖ రేంజర్ మణికంఠను వివరణ కోరగా.. రెండు కుంకీ ఏనుగుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని తెలిపారు.



కుంకీలు ఏం చేస్తాయంటే..

మావటీల ఆధ్వర్యంలో శిక్షణ పొందిన కుంకీ ఏనుగుల ద్వారా అటవీ ఏనుగులను నియంత్రిస్తారు. మావటీలు చెప్పే విధంగానే కుంకీ ఏనుగుల కదలికలు ఉంటాయి. వాటిని కేరళ, గౌహతి ప్రాంతాల్లో ప్రత్యేక శిక్షణ ఇచ్చి మావటీల ఆధీనంలోనే ఉంచుకుంటారు. అటవీ ఏనుగులు అలజడి సృష్టించేటప్పుడు కుంకీ ఏనుగులను పంపించి పరిస్థితిని అదుపులోకి తెస్తారు. గతంలో జయంతి, గణేష్ అనే రెండు కుంకీ ఏనుగులను జిల్లాకు తెప్పించారు. అటవీశాఖ నేతృత్వంలో వాటితో సీతంపేట, జియ్యమ్మవలస మండలాల్లో ఆపరేషన్ గజేంద్ర నిర్వహించారు. అప్పట్లో రెండు ఏనుగులను ఒడిశా రాష్ట్రం లఖేరికి పంపించారు. అయితే అక్కడ అవి చనిపోవడంతో ఆపరేషన్ గజేంద్రకు బ్రేక్ పడింది.

తోటపల్లికి సీడబ్ల్యూసీ బృందం


- ప్రాజెక్టును పరిశీలించిన ప్రతినిధులు
- ఇంతవరకు చేపట్టిన పనులపై ఆరా

గరుగుబిల్లి, జూలై 27 : తోటపల్లి భారీ సాగునీటి ప్రాజెక్టును శనివారం కేంద్ర జల వనరుల సంఘ ప్రతినిధులు సందర్శించారు. ఏఐబీపీ నిధులు సుమారు రూ. 99 కోట్లతో చేపట్టిన పనులు, కుడి ప్రధాన కాలువ, స్పిల్‌వే రెగ్యులేటర్‌ను కేంద్ర జల వనరుల సంఘం డీడీ డి.రూఫెన్, ఏడీ జి.నందినిలు నిశితంగా పరిశీలించారు. ప్రాజెక్టు నిర్వహణకు కేంద్ర ప్రభుత్వం పీఎంకేఎస్‌వై పథకంలో భాగంగా నిధులు సమకూరుస్తుందని డిప్యూటీ డైరెక్టర్ తెలిపారు. ఉల్లిభద్ర సమీపంలో ప్రాజెక్టు సమస్యల పరిష్కారానికి గాను కేంద్రానికి నివేదికలు అందిస్తామన్నారు. కాలువల నుంచి ఎంతమేర విస్తీర్ణానికి సాగునీరు అందుతుంది.. పిల్ల కాలువల పరిస్థితిపై సమాచారం సేకరించారు. ప్రస్తుతం ఏ మేర పనులు నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. ప్రాజెక్టు నిర్వహణకు గత ఐదేళ్లు వైసీపీ ప్రభుత్వం ఎటువంటి నిధులు మంజూరు చేయలేదని, సకాలంలో బిల్లులు చెల్లించని కారణంగా పలు పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ఈ పరిశీలనలో ఈఈ రెడ్డి రామచంద్రరావు, డీఈఈ తంగుడు రఘునాథ నాయుడు, జేఈలు బి.కిషోర్‌కుమార్, నవీన్, తదితరులు ఉన్నారు.



కుడి ప్రధాన కాలువ ప్రాంతంలో పరిశీలిస్తున్న సీడబ్ల్యూసీ బృందం


studio green
ALLU SIRISH'S
బడ్డీ
SAM ANTON
IN CINEMAS AUGUST 2ND


కనిపించేదంతా మున్నేత్రుడి మర్మమే
1ST AUG
IN THEATRES
శివం భజే
MAHESWARA REDDY MOOLI APSAR


VIJAYA BHASKAR KRAFT
అగస్టు 2 బ్రహ్మాండమైన విడుదల
SREE KAMAL TANVI AKAANKSHA
ఉషాపరిణయం
Love is Beautiful..!
VIJAYA BHASKAR K
Pre Release Event ON SUNDAY 28.7.2024


INFINITI
IN THEATRES AUGUST 2ND
VIJAY ANTONY
తుఫాన్
S.D.VIJAY MILTON
ANDHRA PRADESH & NIZAM THEATRICAL RIGHTS CONTROLLED BY: PADMAKAR CINEMAS


SVC RELEASE
అలనాటి రామచంద్రుడు
IN CINEMAS AUG 2nd


DHANUSH
MASSIVE BLOCKBUSTER
KALANITHI MARAN PRESENTS
DHANUSH
రాయన్
WRITTEN AND DIRECTED BY DHANUSH
A R RAHMAN MUSICAL


AUGUST 2ND IN THEATERS
తిరగబడరసామీ...
MALKAPURAM SHIVAKUMAR A S RAVIKUMAR CHOWDARY

మద్యం సేవించి బండి నడపొద్దు

● గంజాయి రవాణా నియంత్రణకు ప్రాధాన్యమివ్వాలి: ఎస్పీ వకుల్ జిందాల్

విజయనగరం క్రైం: మద్యం సేవించి వాహనం నడిపినా, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ పట్టుబడినా కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ వకుల్ జిందాల్ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం మాసాంతర నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, హిస్టరీ షీట్ కలిగిన వ్యక్తులపై నిఘా పెట్టాలని, వారి ప్రవర్తనను గమనిస్తుండాలన్నారు. తరచూ నేరాల్లో వున్నవారిని, దురుసు ప్రవర్తన కలిగే వారిని బైండోవర్ చేయాలని సూచించారు. నేరాల నియంత్రణకు పగలు, రాత్రుల బీట్‌లతో గస్తీలు ముమ్మరం చేయాలని, రద్దీ ప్రదేశాలు, మార్కెట్ ప్రాంతాలు, బ్యాంకుల వద్ద సాయంత్ర సమయాల్లోనూ విజిబుల్ పోలిసింగు నిర్వహించి ఆకతాయిలను కట్టడి చేయాలన్నారు. గంజాయి నియంత్రణకు ప్రాధాన్యం ఇవ్వాలని, గంజాయి సేవించినా, విక్రయించినా, రవాణాకు పాల్పడినా తీవ్రంగా పరిగణించి కేసులు నమోదు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలని, హెచ్చరిక బోర్డులు, స్టాపర్లు, జిగ్‌జాగ్ రేడియం స్టిక్కర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఏఎస్పీలు అస్మాపరహీన్, ఎంఎం సోల్‌మాన్, డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు.

అమ్మపేరుతో ఒక మొక్క నాటండి: డీఈవో

బాడంగి: ప్రతీ విద్యార్థి అమ్మ పేరుతో ఒక మొక్కనాటి పర్యావరణాన్ని కాపాడాలని డీఈవో ప్రేమ్‌కుమార్ సూచించారు. స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం సందర్శించిన ఆయన విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. మరోవైపు జాతీయ నూతన విద్యావిధానం 2020లో ప్రవేశపెట్టి 4 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కేంద్రం పిలుపునిచ్చిన శిక్షా సప్తాహ్ కార్యక్రమం అమలును పర్యవేక్షించారు. ఇందులో భాగంగానే పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఎకోక్లబ్‌డే, న్యూట్రిషన్‌డే, పోషకాహారం ఆవశ్యకత, కిచెన్ గార్డెన్, ఆర్గానిక్ ఫార్మింగ్, పర్యావరణ పరిరక్షణ వంటి కార్యక్రమాలు విద్యార్థులతో చేయించాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం దత్తి సత్యనారాయణ, ఎంఈవోలు లక్ష్మణదొర, రాజేశ్వరి, ఎంపీటీసీ దేవరాపల్లి శ్రీను, సర్పంచ్ కండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.


మొక్క నాటుతున్న డీఈవో ప్రేమ్‌కుమార్

అపరచితుని కలకలం

● పిల్లలను ఎత్తుకెళ్లడానికి వచ్చాడని స్థానికుల ఆందోళన
● దేహశుద్ధి చేసి బొబ్బిలి పోలీసులకు అప్పగింత

బొబ్బిలి: పట్టణంలోని అమ్మిగారి కోనేరు సమీపంలోని అపార్టుమెంట్‌లోకి ఓ అపరచిత వ్యక్తి శనివారం రాత్రి ప్రవేశించి కలకలం సృష్టించాడు. చంటి పిల్లలను ఎత్తుకెళ్లిపోవడానికి వచ్చాడని స్థానికులు భయాందోళనకు గురయ్యారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని చెబుతున్నారు. ఆ వ్యక్తిని వెంటనే పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. స్టేషన్‌లో అతడు గట్టిగా అరుస్తున్నాడు. మతిస్థిమితం లేని వ్యక్తి కావచ్చని సీఐ మలిరెడ్డి నాగేశ్వరరావు తెలిపారు. ఎవరూ ఎటువంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని ఆయన చెప్పారు. హిందీ ప్రాంతానికి చెందిన వ్యక్తి రైలులో దిగి... ఇలా పట్టణంలోకి వచ్చి ఉంటాడని భావిస్తున్నారు.


అపరచితుడిని స్తంభానికి కట్టేసిన స్థానికులు

ధర్మవరంలో కూలిన పెంకుటిల్లు

శృంగవరపుకోట రూరల్: మండలంలోని ధర్మవరంలో వర్షాలకు ఓ పెంకుటిల్లు కూలిపోయింది.సర్పంచ్ సన్యాసయ్య, స్థానికులుకథనం మేరకు... పెంటవీధి లోని ఓ పెంకుటిల్లులో పెంట బుచ్చమ్మ, ఆమె కుమారుడు,కోడలు నివాసముం టున్నారు. శనివారం ఉద యం వీరంతా వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యా రు. ఆ సమయంలోఇల్లు కూలిపోవడంతో పెనుప్రమాదం తప్పింది. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితురాలు బుచ్చమ్మ కోరుతోంది.


గంట్యాడ: రామవరంలో నేలమట్టమైన ఇల్లు

రామవరంలో పెంకుటిల్లు.. సిరిపురంలో చెట్లు

గంట్యాడ: గత పది రోజులుగా కురుస్తున్న వర్షాలకు సిరిపురం ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉన్న చెట్లు శుక్రవారం అర్ధరాత్రి నేల కూలాయి. రాత్రి సమయంలోకూలిపోవడంతో ఎటువంటి ఆపాయం సంభవించలేదు. దీంతో ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు. అలాగే రామవరం గ్రామంలో కురిసిన వర్షాలకు ఓ వృద్ధురాలి పెంకుటిల్లు నేలకూలింది. ఎటువంటి ప్రాణనష్టం సంభవించలేదు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

రాజాం రూరల్: మండలంలోని సోపేరు మార్గంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు. బొద్దాం నుంచి ద్విచక్రవాహ నంపై సోపేరు వెళ్తున్న వాడపల్లి సత్యనారాయణ, నంది రమణలను సోపేరు నుంచి బొద్దాం వైపు ఎదురుగా వస్తున్న వ్యాన్ ఢీకొంది. డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడం వల్లే ప్రమా దం జరిగిందని గాయపడిన సత్యనారాయణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఏఎస్ఐ జనార్దనరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇసుక లారీ సీజ్

రాజాం: నాగావళి నది నుంచి ఇసుక అక్రమంగా విశాఖ తరలిస్తున్న లారీని పోలీసులు సీజ్‌చేశారు. సీఐ డి.మోహన్‌రావు ఆదేశాల మేరకు సిబ్బంది స్థానిక అగ్నిమాపకకేంద్రం ఆవరణలోఉన్న లారీ పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. ఇసుక బరువును దృష్టిలో ఉంచుకొని అపరాధరుసుం విధిస్తామని సీఐ తెలిపారు,

ఇద్దరు విద్యార్థులకు అస్వస్థత

విజయనగరం రూరల్: నగర శివారులోని బీసీ కాలనీలో గల ఎస్టీ వసతి గృహంలో విద్యార్థులు మన్మథ, గౌరీశంకర్ అస్వస్థతకు గురయ్యారు. వీరిని వార్డెన్ ఆసుపత్రిలో చేర్పించారు. వీరిలో మన్మథకు వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం ఆరోగ్యపరిస్థితి మెరుగుపడడంతో డిశ్చార్జ్‌చేశారు. గౌరీశంకర్ ప్రస్తుతం జిల్లా కేంద్రాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కాగా హాస్టల్ పరిధిలో డ్రైనేజీ సమస్య వేధిస్తోంది. ఈ సమస్యపై గతంలో వార్డెన్ ఉన్నతాధికా రులకు నివేదించారు. ఈ నేపథ్యంలో ఇద్దరు విద్యార్థులు జ్వరాల బారిన పడడంతో వసతి గృహంలో ఉన్న విద్యా ర్థులు ఆందోళన చెందుతున్నారు. ఇక్కడ ఇంటర్, డిగ్రీ, ఐటీఐ చదువుతున్న విద్యార్థులు ఉంటున్నారు.

హిట్ అండ్ రన్ కేసుల్లో న్యాయం

విజయనగరం క్రైం: జిల్లాలో రోడ్డు ప్రమాదాలకు కారణమైన గుర్తు తెలియని వాహనాల కేసుల్లో బాధిత కుటుంబాలకు న్యాయం చేసేందుకు ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో ఈ నెల 30 ఉదయం 11 గంటలకు అవగాహన కార్యక్రమం చేపడుతున్నామని ట్రాఫిక్ డీఎస్పీ విశ్వనాథ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్‌ల పరిధిలో నమోదైన రోడ్డు ప్రమాదాల కేసుల్లో బాధితులకు న్యాయం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. న్యాయ సేవా సంస్థ ఆదేశాలతో ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు.

ఆరోగ్య సూత్రాలు పాటించండి: డీఎంహెచ్‌వో

జామి: విద్యార్థి దశ నుంచే ప్రతిఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటించాలని జిల్లా వైద్యాధికారి భాస్కరరావు తెలిపారు. శనివారం మండలంలోని కుమరాం కేజీబీవీ పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కౌమారదశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారులు, హెల్త్ ఎడ్యుకేటర్ అనీల్, ప్రేమ్‌కు మార్, ఈవో నారాయణ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.


జామి: మాట్లాడుతున్న భాస్కరరావు

●**విజయనగరం రూరల్:** విజయనగరంలోని ఓ కళాశాలలో స్త్రీ, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనురాధ మాట్లాడుతూ విద్యార్థినులు సత్ప్రవర్తన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు రూప, నాగమణితోపాటు సృజన పాల్గొన్నారు.


అక్రమ కనెక్షన్లు తొలగించాలి

జామి: చింతాడ సచివాలయం నుంచి కొంతమంది ప్రజాప్రతినిధులు ఇళ్లకు అక్రమకనెక్షన్ల ద్వారా నీరు తీసుకుంటున్నారని గ్రామటీడీపీ కార్యకర్తలు ఆరోపించారు. శనివారం స్థానిక టీడీపీ నాయకుడు బాలాజీ తదితరులు మాట్లాడుతూ గ్రామంలో ప్రజాప్రతినిధులు సచివాలయం మోటారు ద్వారా ఇళ్లకు కనెక్షన్ ఇచ్చుకున్నారని, అధికారులు స్పందించి అక్రమ కనెక్షన్లు తొలగించాలని కోరారు.

మాదక ద్రవ్యాల నియంత్రణకు పర్యవేక్షణ

● రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి

విజయనగరం దాసన్నపేట: జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణలో విద్యా సంస్థల యాజమాన్యాలు, అధ్యాపకులు, వసతి గృహాల అధికారులు, సిబ్బంది పర్యవేక్షణ తప్పనిసరని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు అన్నారు. శనివారం నగరంలోని అపెక్స్ కళాశాలలో మాదక ద్రవ్యాల నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ప్రస్తుత కాలంలో విద్యార్థులు, యువత, చెడు స్నేహాలు, మత్తుపదార్థాలకు అలవాటు పడి, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నట్టు కమిషన్‌కు ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. దీంతో అధికారుల సమన్వయంతో డ్రగ్స్ నియంత్రణకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. సదస్సుకు ప్రైవేటు కళాశాలల ప్రిన్సిపాల్స్, యాజమాన్యాలు తక్కువ మంది హాజరు కావడంతో అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్మన్ హిమబిందు, ఆర్ఐఓ మజ్జి ఆదినారాయణ, రామకోటి, త్రివేణి, మీనా, గౌరీ, అరుణ్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కేసలి అప్పారావు

ఆందోళన కలిగిస్తున్న హెపటైటీస్-బి

● ముందస్తు వ్యాక్సినేషన్‌తోనే చెక్ ● నేడు వరల్డ్ హెపటైటీస్ డే

విజయనగరం రింగురోడ్డు: జిల్లాలో హెపటైటీస్ బి వ్యాధి ఆందోళన కలిగిస్తోంది. కొన్నేళ్లుగా జిల్లాలో కాలేయ సంబంధిత సమస్యలతో బాధపడుతున్నవారి సంఖ్య క్రమేణా పెరుగుతోంది. ముందస్తు వ్యాక్సినేషన్‌తోనే ఈ వ్యాధి నివారించవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈనేపథ్యంలో ఈ వ్యాధిపై అవగాహన కోసం ప్రతి ఏటా జూలై 28న వరల్డ్ హెపటైటీస్ డే దినోత్సవాన్ని నిర్వహిస్తున్న విషయంవిదితమే. హెపటైటీస్ ఏ,బి, సీ,డీ, ఈ వైరస్‌లు కాలేయంలో ఇన్‌ఫెక్షన్లు కలిగిస్తాయి. హెప టైటీస్ వైరస్‌లే కాలేయానికి చేటు చేస్తున్నాని వైద్య నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కలుషిత రక్తం వల్ల

హెపటైటీస్ బీ, సీ బారినపడితే ఎక్కువ ముప్పు ఉంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.హెపటీటీస్-బి కలుషిత రక్తం, సిరంజీ, సూదులు, బ్లేడ్లు వినియోగించడం, లైంగిక సంపర్కం వల్ల సంక్రమిస్తుంది. ఈ వ్యాధి బారిన పడేవారిలో 80 శాతం మందికి వ్యాధి ఉన్న విషయం తెలీదు. దీంతో వ్యాధి ముదిరి కాలేయం దెబ్బతింటుంది. హెపటీటీస్ బి బాధితుల్లో 20 శాతం మంది, లీవర్ సిరోసిస్ (కాలేయం పూర్తిగా దెబ్బతినడం) బారిన పడుతు న్నారు. దీన్నే క్రానిక్ లీవడ్ డీసీజ్‌అంటారు.ఈవ్యాధితో బాధపడేవారిలో రెండుశాతం మందికి లీవర్ క్యాన్సర్‌రావచ్చు.జిల్లాలో హెపటైటీస్ బి బారినపడిన, రోగులు పెరుగుతున్నారని వైద్యవర్గాలు చెబుతున్నాయి. హెపటీటీస్-బి వైరస్ శరీరంలోకి ప్రవేశిస్తే పూర్తిగా నిర్మూలించలేమని, వ్యాధి పెరగకుండా జీవితకాలం మందులు వాడాల్సి ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా నివారించవచ్చని పేర్కొంటున్నారు.హైరిస్క్‌తో జీవిస్తున్నవారికి, హెచ్‌ఐవీ వ్యాధి గ్రస్తులకు హెపటైటీస్-బి వాక్సినేషన్‌ను మహారాజా ఆసుపత్రిలోని ఏఆర్‌టీ సెంటర్‌లో ఉచితంగా అందజేస్తున్నారు. 2022లో 770, 2023లో 962, ఈ ఏడాది జూలై వరకూ 1,800 హెపటైటీస్ బి కేసులు నమోదయ్యాయి.

అవగాహన తప్పనిసరి

హెపటైటీస్‌పై ప్రజల్లో అవగాహన పెరగాలని గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ ఐ.నరేష్ కుమార్ తెలిపారు. చాలామందిలో ఈ సమస్య ఉన్నా, తీవ్రత పెరిగే వరకూ వారికి తెలియదని చెప్పారు. ముందస్తుగా స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం అవసరమనితెలిపారు.హెపటైటీస్ బీ, సీ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, లీవర్‌క్యాన్సర్‌కు దారితీయకుండా ముందుజాగ్రత్త అవసరమని చెప్పారు. హెపటైటీస్ బీ,సీకి వైరస్ సోకకుండా వ్యాక్సిన్ తీసుకోవడం ఉత్తమమని తెలిపారు.

హెల్మెట్ తప్పనిసరిగా వాడాలి

● సీనియర్ న్యాయాధికారి వివేక్ ఆనంద్ శ్రీనివాస్

రాజాం రూరల్: ద్విచక్ర వాహనచోదకులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, చిన్నపాటి నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు సంభవించే సమయంలో ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని మండల న్యాయ సేవాసంఘం అధ్యక్షుడు, సీనియర్ న్యాయాధికారి వివేక్ ఆనంద్ శ్రీనివాస్ తెలిపారు. శనివారం రాజాంలోనిజీసీఎస్సార్ డిగ్రీకళాశాలలో రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ వాడకపోవడం వల్ల కలిగే ప్రయోజనాలు, ధరించకపో తే కలిగే అనర్థాలు, మోటారు వాహనాల చట్టం, నిబంధనలు, మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమరవాణా, ర్యాగింగ్ వల్ల కలిగే దుష్పరిణామాలు, నివారణ మార్గాలపై వివరించారు. జూనియర్ సివిల్ న్యాయాధికారి కృష్ణ సాయితేజ మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించడంతో సమాజంలో మంచి పౌరులుగా రాణించాలని తెలిపారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇనస్పెక్టర్ వి.శ్రావ్య, సెబ్ ఎస్ఐ చంద్రశేఖర్ రావు, రాజాం బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జయదేవ్, జాయింట్ సెక్రటరీ శ్రీనివాసరావు, రెడ్‌క్రాస్ రాజాంశాఖ అధ్యక్షులు కొత్తా సాయి ప్రశాంత్ కుమార్, పెంకి చైతన్యకుమార్, ఉరిటి శశిభూషణరావు, ఎం.పురుషోత్తమరావు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వివేక్ ఆనంద్ శ్రీనివాస్

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

బొబ్బిలి: విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి చదువుపై దృష్టిసారించాలని మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్‌పర్సన్, సీనియర్ సివిల్ న్యాయాధికారి ఎస్.అరుణశ్రీ తెలిపారు. శనివారం బొబ్బిలి బీసీ బాలికల, ఎస్టీ బాలుర కళాశాల హాస్టల్‌లో న్యాయఅవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెడు అలవాట్లకు, చెడు సహవా సాలకు చాలాదూరంగాఉండాలన్నారు. అనంతరం హాస్టళ్లలో వసతులు , వంటగదులను, ఆహార పదార్థాలను పరిశీలించారు. విద్యార్థుల సమస్యలను అడిగితెలుసుకున్నారు.


మాట్లాడుతున్న అరుణశ్రీ

కల్వర్టులు నిర్మించాలి

జామి: రేగులబంద, పల్లపుకాలువ, గోలబంద కాలువలకు కల్వర్టులు ఏర్పాటు చేయాలని జామి మాజీ జడ్పీటీసీ బండారు పెదబాబు కోరారు. ఈ విషయమై శనివారం ఇరిగేషన్ ఈఈని కలిసి వినతిపత్రం అందించారు.

మొక్కల పంపిణీ

బొబ్బిలి రూరల్: శిక్షా సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా నాటేందుకు శనివారం బొబ్బిలిలో గ్రీన్ బెల్ట్ సొసైటీ అధ్యక్షులు ఎస్.వి.రమణమూర్తి వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మొక్కలను ఉచితంగా సరఫరా చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యులు కె.కృష్ణదాసు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. బొబ్బిలి మండలం అలజంగి గ్రామంలోని సి.బి.ఎం. పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కృష్ణదాసు ఆధ్వర్యంలో విద్యార్థులు మొక్కలు నాటారు.

పర్యావరణాన్ని పరిరక్షించండి

శృంగవరపుకోట రూరల్: ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుమీద ఒక మొక్క నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని గ్రీన్‌ఎర్త్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకుడు బొబ్బిలి రామకృష్ణ అన్నారు. శనివారం కొత్తూరు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు.

వ్యక్తిగత పరిశుభ్రతతోనే ఆరోగ్యం

రాజాం రూరల్: వ్యక్తిగత పరిశుభ్రతపై పట్టణంలోని మల్లికార్జున కాలనీలో శనివారం సమావేశంతో పాటు ర్యాలీ నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్ర నిర్వాహకులు శ్రీదేవి, ఆశ వర్కర్ ఇందిర, రమణమ్మతో పాటు మహిళలు కాలనీలోని ఆరు లైన్లలో ఇంటింటి ప్రచారం చేశారు. ప్రధానంగా 11-18 ఏళ్ల మధ్య వయసున్న బాలికలు వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలను వివరించారు.

అబ్దుల్ కలాం జీవితం ఆదర్శం

రాజాం: దివంగత రాష్ట్రపతి అబ్దుల్ కలాం జీవితం ఆదర్శం కావాలని రాజాం రెడ్‌క్రాస్ చైర్మన్ కొత్తా సాయిప్రశాంత్ కుమార్, ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, మోటివేషనల్ స్పికర్ బూరాడ శివకృష్ణ అన్నారు. స్థానిక పోలీసు స్టేషన్ స్కూల్‌లో శనివారం కలాం వర్ధంతి నిర్వహించారు.


కలాం చిత్రపటానికి పూలమాలవేస్తున్న దృశ్యం

నేటి నుంచి శాఖాపరమైన పరీక్షలు : డీఆర్వో

కలెక్టరేట్: జిల్లాలోని గాజులరేగలోని సీతం కళాశాల, అయాన్ డిజిటల్ జోన్ కేంద్రాలుగా ఆదివారం నుంచి వచ్చే నెల రెండో తేదీ వరకూ జరగనున్న శాఖాపరమైన పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డీఆర్వో అనిత తెలిపారు. ఈ పరీక్షలకు సంబంధించి అధికారులతో శనివారం చర్చించారు. ఉదయం 10 నుంచి 12 వరకూ, మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకూ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. కేంద్రాలవద్ద తాగునీరు, విద్యుత్‌సరఫరా ఉండేలా చూడాలని ఆదేశించారు. ఆన్‌లైన్‌లో పరీక్షలు కావడంతో కేంద్రాల సిబ్బంది తగు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అభ్యర్థులు హాల్‌టిక్కెట్‌తోపాటు ఏదైనా గుర్తింపు కార్డు ఒరిజినల్ తీసుకుని ఉదయం సెషన్ వారు 9.30 లోపల, మధ్యాహ్నం సెషన్ వారు 2.30 లోపల కేంద్రానికి వెళ్లాలని పేర్కొన్నారు. సమావేశంలోని ఈపీడీసీఎల్ ఎస్ఈ లక్ష్మణరావు పాల్గొన్నారు .

అన్నక్యాంటీన్ల ఏర్పాటుకు చర్య తీసుకోండి

విజయనగరం రింగురోడ్డు: ఆగస్టు 15 నుంచి ప్రారంభించనున్న అన్న క్యాంటీన్లకు సంబంధించి పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని విజయనగరం కార్పొరేషన్ మేయర్ విజయలక్ష్మి కోరారు. శనివారం నగరపాలక సంస్థ మందిరంలో మేయర్ అధ్యతక్షతన జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశంలో అజెండాలో పొందుపరిచిన 43 అంశాలకు ఆమోదించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరా భివృద్ధి పూర్తిస్థాయిలో జరగడానికి అందరి కృషి అవసరమని తెలిపారు.ప్రస్తుతం వర్షాలు వల్ల దెబ్బతిన్న రహదారుల మరమ్మతులను యుద్ధప్రాతిపదికన చేపట్టి నాణ్యతా పరంగా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. పైడిమాంబ పండుగ నాటికి రహదారి మరమ్మతులు, తెప్పోత్సవం, ర్యాంప్ నిర్మాణం వంటి పనులు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఫ్లోర్‌లీడర్ ఎస్‌వీవీ రాజేష్, కమిషనర్ ఎంఎం నాయుడు, సహాయ కమిషనర్ సీహెచ్ తిరుమలరావు, కమిటీ సభ్యులు పట్నాన పైడిరాజు, బోనేల ధనలక్ష్మి, పిన్నింటి కళావతి, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాజాం ప్రధాన రహదారికి మరమ్మతులు

రాజాం: రాజాం ప్రధాన రహదారికి ఎట్టకేలకు మరమ్మతులు చేపట్టారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఈ రహదారికి కనీస మరమ్మ తులకు నోచుకోలేదు. దీంతో నిత్యం రాజాం-పాలకొండ రహదారిలో వాహనచోదకులు ఇబ్బందిపడేవారు. ఈనేపథ్యంలో ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ స్పందించి ఆర్‌అండ్‌బీ అధికారులకు గుంతలను యుద్ధ ప్రాతిపదికన పూడ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీంతో రోడ్ల మరమ్మతులు ఏఈ నాగభూషణరావు ఆధ్వర్యంలో చేపడుతున్నారు.

ఇల్లు కూల్చడం దురదృష్టకరం: బొత్స

విజయనగరం టౌన్: నెల్లిమర్ల నియోజకవర్గం దన్నానపేటలో ఆర్మీ విశ్రాంత జవాన్ ఇంటిని కూల్చడం దురదృష్టకరమని మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నాయకుడు బొత్స సత్యనారాయణ తెలిపారు. శనివారం మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య నివాసం వద్ద విలేకరులతో మాట్లాడుతూ 22 ఏళ్లుగా ఆర్మీలో పనిచేసిన దన్నాన పేటకు చెందిన ఆర్మీ విశ్రాంత జవాన్ వెంకునాయుడు ప్రభుత్వ స్థలంలో ఇంటిని అక్రమంగా నిర్మించారని రెవెన్యూ అధికారులు యం త్రాలతో కూల్చడం మంచి పద్ధతి కాదన్నారు. కొందరి ఫిర్యాదుమేరకు ఆయన ఒక్కరి ఇంటినే కూల్చివేయడం సరికాదన్నారు. విశ్రాంత జవాన్ వద్దకు 50 మంది పోలీసులను పంపించడం దారుణమన్నారు.

కనీస పెన్షన్ రూ.9 వేలు చెల్లించాలి

బొబ్బిలి: కనీస పెన్షన్‌ను 9 వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 6, 7, 8 తేదీల్లో ఆందోళనలు చేపడుతున్నట్లు ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.శేషగిరిరావు, పి.శంకరరావు తెలిపారు. వచ్చే నెల 6 నుంచి మూడు రోజులపాటు ఢిల్లీ జంతర్‌మంతర్‌లో చేపట్టనున్న ఆందోళన కార్యక్రమాలకు తరలిరావాలని కోరారు. ఈ మేరకు శనివారం స్థానిక తారకరామాకాలనీ జంక్షన్‌లో ఇందుకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు భుజంగరావు, కృష్ణ, రామారావు తదితరులు పాల్గొన్నారు.

వాసవి కళింగ వైశ్యసంఘం అధ్యక్షుడిగా గెంబలి

బొబ్బిలి: బొబ్బిలి పట్టణ వాసవి కళింగ వైశ్యసంఘం అధ్యక్షుడిగా మునిసిపల్ టీడీపీ ఫ్లోర్‌లీడరు గెంబలి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక కళింగవైశ్య సంఘం భవనంలో శనివారం ర్వహించిన సమావేశంలో కార్యదర్శిగా వారణాసిగణేశ్, ఉపాధ్యక్షుడిగా నారంశెట్టి మున్నా, కోశాధికారిగా గుడ్ల సూర్యనారాయణ, జాయింట్ సెక్రటరీగా కెంగువ శ్రీనులను ఎన్నుకున్నారు. సమావేశంలో సంఘం సీనియర్ నేతలు శంకా గౌరీపతి, జామి చిననారాయణమూర్తి, కింతలి బంగార్రాజు, నారంశెట్టి తవిటిశెట్టి, నాగరాజు, కింతలి శ్రీనివాసరావుపాల్గొన్నారు.


గెంబలిని అభినందిస్తున్న సంఘం పెద్దలు

విద్యార్థులకు పుస్తకాల వితరణ

లక్కవరపుకోట: లక్కవరపుకోటలోని శాఖా గ్రంథాలయానికి ర్యాక్‌లు, కోనమసివానిపాలెం పాఠశాల విద్యార్థులకు పుస్తకాలను శ్రీరామ చారిటబుల్ ట్రస్టు శనివారం అందజేసింది. ట్రస్టు చైర్మన్ తెన్నేటి సుబ్బారావు, కార్యదర్శి మధురవాణి కామేశ్వరరావు లైబ్రరీకి కాంపిటేటివ్ పుస్తకాలను భద్రపరిచేందుకు నాలుగు ఇనుప ర్యాక్‌లు అందజేశారు. అలాగే కోనమసివానిపాలెం పాఠశాల విద్యార్థులకు రూ. 25వేల విలువైన నోటుపుస్తకాలు, కాపీరైట్స్ అందించారు. కార్యక్రమంలో లైబ్రేరియన్ మేరీ నిర్మలా, ఎంఈవోలు కూర్మారావు, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు లక్ష్యాలు సాధించాలి

● జనసేన రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పాలూరు బాబు

బొబ్బిలి: జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్ పిలుపుమేరకు బొబ్బిలి, పార్వతీపురం నియోజకవర్గాల్లో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు రెట్టింపు లక్ష్యాలను సాధించాలని ఆ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పాలూరు బాబు పిలుపునిచ్చారు. శనివారం బొబ్బిలిలో మాట్లాడుతూ నమోదుకు ఆదివారం ఆఖరి రోజైనందున ఆసక్తి కలిగిన వారంతా సదవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. పార్టీ కార్యకర్తలందరికీ కుటుంబపరంగా ఆర్థికంగా గట్టి భరోసా ఇవ్వడమే అధినేత సంకల్పమన్నారు. ప్రమాదబీమా ఐదులక్షల రూపాయల వరకు వర్తిస్తుందన్నారు.

50 మంది దివ్యాంగులకు షాపుల కేటాయింపు

లక్కవరపుకోట (కొత్తవలస): మంగళపాలెంలో గల శ్రీగురుదేవా చారిటబుల్ ట్రస్టులో శనివారం 50మంది దివ్యాంగులకు షాపులు వితరణ చేశారు. సిడ్బీ స్వావలంబన్ ఫౌండేషన్ డీజీఎం సౌరభ్, మేనేజర్ ఎస్.ఠాకూర్‌లు వీటిని పంపిణీ చేశారు. దివ్యాంగుల కృత్రిమ అవయవాల తయారీకి రూ.52 లక్షలు అందిస్తామని ప్రకటించారు. 15మంది దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ అవయవాలు అందించారు. అలాగే 50మందికి రేషన్ సరుకులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు చైర్మన్ జగదీష్‌బాబు పాల్గొన్నారు.

రికార్డుల గదుల్లో సీసీటీవీలు

విజయనగరం రూరల్: ప్రభుత్వ ఆదేశాల మేరకు తహ సీల్దార్ కార్యాలయంలో సీసీటీవీలు ఏర్పాటుచేస్తున్నట్లు తహసీల్దార్ ఎస్.కూర్మనాథరావు తెలిపారు. శనివారం ఆయన . బాధ్యతలు చేపట్టిన వెంటనే ఆయన రికార్డులు, డీటీల రూములు, క్షేత్రస్థాయి సిబ్బంది గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ రికార్డుల పరిరక్షణ విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించిందని చెప్పారు. కార్యాలయంలోని రికార్డుల గదుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే ప్రక్రియను వేగవంతం చేస్తామని చెప్పారు.

మంత్రిని కలిసిన ఎస్పీ

విజయనగరం క్రైం: మంత్రి కొండపల్లి శ్రీనివాసరావును ఎస్పీ వకుల్ జిందాల్ జడ్పీ అతిథి గృహంలో శనివారం కలిశారు. ఈ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఎస్పీ వకుల్ జిందాల్‌కు సూచించారు.



ఒలింపిక్స్‌లో విజయాలు సాధించాలి

కలెక్టరేట్: భారత క్రీడాకారులు ఒలింపిక్స్‌లో ఘన విజయాలు సాధించాలని ఎంఎస్ఎంఈ సెర్ప్, ఎన్నారై శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆకాంక్షిం చారు. ఐ చీర్ ఫర్ భారత్ నినాదంతో ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ వద్ద శనివారం సెల్ఫీ దిగారు. క్రీడాకారులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. తొలేత కలెక్టరు అంబేడ్కర్, జేసీ కార్తీక్ సెల్ఫీ దిగారు.

అగ్ని ప్రమాదంపై నివేదిక ఇవ్వాలి

కలెక్టరేట్: గంట్యాడ మండలంలోని వసంత గ్రామంలో శనివారం చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంపై విచారణ చేసి నివేదిక సమర్పించాలని రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు ఆదేశించారు. ఈ ప్రమాదం మానవ ప్రేరితమని బాధితులు అనుమానం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.

గోతులు పూడ్చిన పోలీసులు

బాడంగి: బాడంగి మెయిన్ రోడ్డులో గ్రామీణ బ్యాంకు, పాత పోలీసు స్టేషన్ వద్ద, పాత సినిమా హాలుకాలనీ ఎదురుగా ఏర్పడిన గోతులను పోలీసులు, ఏఎస్ఐ కొండలరావు శనివారం పూడ్చారు. దీంతో స్థానికులు, వాహనచోదకులు ఊపిరిపీల్చుకున్నారు. పారాది వంతెన పాడవడంతో పార్వతీపురం నుంచి తెర్లాం, ఆకులకట్ట, బాడంగి మీదుగా విజయనగరం వాహనాల రాకపోకల వల్ల రోడ్డు దెబ్బతింది.

ఆధార్ కేంద్రం తనిఖీ

రాజాం: పొగిరి, దోసరి గ్రామ సచివాలయాల్లో శనివారం ప్రత్యేక ఆధార్ కేంద్రాలను ఏర్పాటుచేశారు. ఈ మేరకు పొగిరి కేంద్రాన్ని ఎంపీడీవో వి.శ్రీనివాసరావు తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్‌డేషన్ చేయించడానికి వచ్చిన వారికి ఇబ్బందులు కలగకుండా చర్యలుతీసుకోవాలని కోరారు. ఆయన వెంట జయలక్ష్మి తదితరులు ఉన్నారు.

చామలాపల్లి పాఠశాల వార్షిక తనిఖీ

శృంగవరపుకోట రూరల్ : మండలంలోని చామలపల్లి ప్రభుత్వ పాఠశాలలో హెచ్ఎం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం ఎంఈవో నరసింగరావు వార్షిక తనిఖీచేశారు.కార్యక్రమంలో హెచ్‌ఎంలు రాము, గణేష్‌నాయుడు, ఉపాధ్యాయుడు అప్పారావు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం పరిశీలన

బొబ్బిలి రూరల్: మండలంలోని జగన్నాథపురంలో ప్రకృతి వ్యవసాయాన్ని ఇన్‌చార్జి శ్యామ్‌సుందర్, విజయనగరం డీపీఎం ఆనందరావు, స్వామినాయు డులు శనివారం పరిశీలించారు. వానపాములు సమృద్ధిని పరిశీలించారు. కార్యక్రమంలో ఎన్ఎఫ్ఎఫ్ శంకరరావు, ప్రకృతి వ్యవసాయ ప్రతినిధి ఉరిటి శంకరరావు, ఐసీఆర్‌పీలు పాల్గొన్నారు.

బొబ్బిలిలో గంగయ్యకు నివాళి


గంగయ్య విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

బొబ్బిలి: బొబ్బిలి మునిసిపల్ తొలి చైర్మన్ ఆరి గంగయ్య వర్ధంతిని పురస్కరించుకొని శనివారం పాత బస్టాండ్‌లోగల గంగయ్య విగ్రహానికి పలువురు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా టీడీపీనాయకులు రాంబార్కిశరత్‌బాబు, రౌతు రామ్మూర్తితోపాటు బొత్సఅప్పులు,కింతలి బంగార్రాజు, కళ్యం పూడి సత్యనారాయణ, కాకల వెంకటరావు, ఏగిరెడ్డి శ్రీధర్, గౌరు, కంచి వెంకటరావు, తూమురోతు వెంకట్, కనిమెరక రామకృష్ణ, చీమల అచ్యుతరావు శ్రద్ధాంజలి ఘటించారు.తెలగ సంక్షేమసంఘం జిల్లా అధ్యక్షుడు చనుమల్లు ప్రసాదరావు, ఉంగరాల వెంకటరావు, పాతిరెడ్డి వెంకటరావు, నాని, తెలగ సంక్షేమసంఘం అధ్యక్షుడు బొత్స రవి, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ నంబియార్ వేణుగోపాలరావు, తిరుపతిరావు, లోక్‌సత్తా నాయకుడు దామోదరరావు నివాళులర్పించారు.

మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు

విజయనగరంరింగురోడ్డు: విజయనగరంలోని ప్రభుత్వ వైద్య కళాశాలకు అనుబంధంగా ఉన్న మహారాజా ఆసుపత్రిలో సామాజిక మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.30 లక్షలు రాష్ట్ర ప్రభు త్వం మంజూరు చేసినట్లు కలెక్టర్ బీఆర్ అంబేడ్కర్ తెలిపారు. పురుషులు మహిళలకు పది చొప్పున నిర్మాణానికి రాష్ట్ర స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ ఉత్తర్వులు జారీ చేశారని పేర్కొన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ నిధులతో ఈ మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టనున్నట్టు తెలిపారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిని ఇటీవల మంత్రి కొండపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే అదితి గజపతిరాజుతో కలిసి సందర్శించిన అనంతరం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని, ఈ మేరకు మరుగుదొడ్లు మంజూరు చేశారని పేర్కొన్నారు.

పీడీఎస్ బియ్యం వేలం

రాజాం : రాజాం ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద వివిధ 6ఏ కేసుల్లో సీజ్ చేసిన 19 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం జాయింట్ కలెక్టర్ కార్తీక్ ఆదేశాల మేరకు శనివారం వేలం వేసినట్లు సీఎస్‌డీటీ చిరంజీవి తెలిపారు. కేజీ రూ.35 చొప్పున వేలం వేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో గోదాము ఇన్‌చార్జీ గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు అందుబాటులో ఉంచాలి

- అధికారులను కోరిన సర్పంచ్‌లు
- మొక్కుబడిగా మండల సమావేశం

భామిని: రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలని కొరమ సర్పంచ్ ఎల్.రవి, సతివాడ సర్పంచ్ ఎల్.రామారావు వ్యవసాయాధికారికి డిమాండ్ చేశారు. వీరికి మండల నాయకులు మద్దతుగా నిలిచారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ తోట శాంతికుమారి అధ్యక్షతన మండల సమావేశం మొక్కుబడిగా నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ రైతులు అందుబాటులో ఉండేలా చూడాలని వ్యవసాయ అధికారిని కోరారు. దీనికి వ్యవసాయాధికారి సింహాచలం స్పందిస్తూ రైతు సేవా కేంద్రాల్లో గొడౌన్లు లేవని, గొడౌన్లు ఏర్పాటు చేస్తే ఎరువులు అందుబాటులో ఉంచుతామని చెప్పారు. ఇప్పటికే డీలర్ల వద్ద నిల్వలు ఉన్నాయని, అధిక ధరలు అక్రమ రవాణా చేస్తే ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఉపాధి హామీపై చర్చించగా గోకులాలు ఎన్ని మంజూరయ్యాయని కీసర సర్పంచ్ మోహన్‌రావు, బాలేరు ఎంపీటీసీ చంద్రశేఖర్ ప్రశ్నించారు. అయితే మండలానికి ప్రస్తుతానికి 25 గోకులాలకు దరఖాస్తులు చేసుకోవాలని ఏపీవో తులసీదాసు తెలిపారు. విద్యుత్ శాఖపై చర్చించగా మండల వ్యాప్తంగా వీధి దీపాలు రాత్రి, పగలు వెలుగుతున్నాయని, వాటికి ప్రత్యేకంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే జగనన్న కాలనీలో విద్యుత్ సరఫరా ఇవ్వకపోవడంతో ఇళ్ల నిర్మాణాలకు నీరు ఇబ్బంది కలుగుతుందని కోరగా ఏఈ శ్రీనివాస్ స్పందిస్తూ ఆర్‌డబ్ల్యూఎస్ నుంచి ఎటువంటి డిమాండ్ దరఖాస్తులు అమ్మలేదని, దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి సరఫరా చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో కె.కిషోర్‌కుమార్, మండల ఉపాధ్యక్షుడు ధర్మారావు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.


విద్యుత్ సమస్యపై చర్చిస్తున్న అధికారులు

పలువురు సర్పంచ్‌ల గైర్హాజరు..

భామిని, మణిగ, బొడ్డగూడ సర్పంచ్‌లు గైర్హాజరు కాగా, వారి భర్తలు విద్యా శాఖాధికారిని పలు సమస్యలపై నిలదీశారు. కోసిమానుగూడ, సన్నాయి కాలనీ నుంచి సుమారు 30 మంది విద్యార్థులు మూడు కిలోమీటర్లు నడిచి వస్తున్నారని అధికారి దృష్టికి తీసుకువచ్చారు. ఇరుకు గదుల్లోనే బొడ్డగూడ పాఠశాలను నిర్వహిస్తున్నారని చెప్పారు. ప్రత్యేక ఆహ్వానితుడు తోట సింహాచలం కలుగజేసుకుని చర్చించగా మూడేళ్ల పరిపాలనలో ఈ మూడు పంచాయతీలకు తాగునీరు, డ్రైనేజీలు బాగుచేయడానికి నిధులు లేక ఇబ్బందులు పడుతున్నామని, ఎంపీపీ నిధులు ఒక్క రూపాయి కూడా మంజూరు చేయలేదని తెలిపారు. బండ్రసింగి, కడంబసింగికి నీటి ఇబ్బందిని ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోలేదన్నారు. ఈసారి నిధులు వచ్చిన వెం టనే మూడు పంచాయతీలకు నిధులు కేటాయిస్తామని ఆయన హామీనిచ్చారు.

వైసీపీ కౌన్సిలర్లు వెళ్లిపోతుంటే ఏం చేస్తున్నారు?

- సభా మర్యాద తెలియదా? ● మున్సిపల్ చైర్‌పర్సన్‌ను ప్రశ్నించిన టీడీపీ కౌన్సిలర్లు ● అధికారుల తీరుపై సభ్యుల ఆగ్రహం

పార్వతీపురం టౌన్: మున్సిపల్ అధికారుల తీరుపై అధికార వైసీపీ, ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యులు ధ్వజమెత్తారు. శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరి అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. ఉదయం 11 గంటలకు మున్సిపల్ సాధారణ సమావేశం ప్రారంభం కాకముందే అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేస్తూ వైసీపీ కౌన్సిల్ సభ్యులు వాకౌట్ చేశారు. ఈ సందర్భంగా వైసీపీ కౌన్సిలర్లు మాట్లాడుతూ.. మున్సిపల్ అధికారులు అజెండాలోని అంశాలకు సంబంధించి కనీసం చెప్పకపోవడం అన్యాయమంటూ నినాదాలు చేశారు. అనంతరం 5, 21వ వార్డుల కౌన్సిలర్లు కోలా సరిత, బడే గౌరునాయుడులతో పాటు ఒకటో వార్డు స్వతంత్ర కౌన్సిలర్ రణభేరి శివకుమార్‌లు అధికారులపై నిప్పులు చెరిగారు. సభా మర్యాద పాటించకుండా వైసీపీ కౌన్సిలర్లు వెళ్లిపోతుంటే అధ్యక్షురాలిగా ఏం చేస్తున్నారని టీడీపీ కౌన్సిలర్లు గౌరీశ్వరిని ప్రశ్నించారు. తాగునీటి సరఫరా వైసీపీ ప్రభుత్వ హయాంలో మరీ అధ్వా నంగా మారిందని టీడీపీ కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని బందలు, చెరువులు కబ్జాలకు గుర వుతున్నా, అక్రమ లేఅవుట్లలో నిబంధనలకు విరుద్ధంగా అపార్ట్‌మెంట్లని ర్మాణం జరుగుతున్నా పట్టణ ప్రణాళిక విభాగం, రెవెన్యూ అధికారులు చోద్యం చూడడం సరికాదని టీడీపీ కౌన్సిల్ సభ్యు లు అసంతృప్తి వ్యక్తం చేశారు. అజెండాలోని అంశాలు చదవక ముందే సమావేశం ముగిసిన ట్లు చైర్‌పర్సన్ ప్రకటించి.. బయటకు వెళ్లిపోవడంతో టీడీపీ కౌన్సిల్ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రచ్ఛన్న యుద్ధం జరుగుతోందా?

కూటమి ప్రభుత్వం పగ్గాలు చేపట్టగానే, గత నెలలో జరిగిన సాధారణ సమావేశంలో ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర, మున్సిపల్ చైర్‌పర్సన్ గౌరీశ్వరికి ప్రాధాన్యం ఇవ్వాలని కౌన్సిల్ సభ్యులతో పాటు అధికారులను కోరారు. అప్పటి నుంచి వైసీపీ కౌన్సిల్ సభ్యులు చైర్‌పర్సన్‌పై అసంతృప్తితో ఉన్నట్లు భోగట్టా. కొన్ని నెలలుగా చైర్‌పర్సన్, వైసీపీ కౌన్సిల్ సభ్యుల మధ్య అంతర్యుద్ధం జరుగుతుందనేది ఈరోజు జరిగిన సాధారణ సమావేశంలో తేలిపోయింది. చైర్‌పర్సన్ అనుమతి లేకుండా ఆ పార్టీకి చెందిన కౌన్సిల్ సభ్యులు సమావేశం నుంచి వాకౌట్ చేయడం దీనికి బలం చేకూరినట్లయింది. మరోవైపు సమావేశం ప్రారంభమైన కొన్ని నిమిషాలకే ముగిస్తున్నట్లు ప్రకటించడం... టీడీపీ కౌన్సిల్ సభ్యుల ప్రశ్నలకు అధికారులతో పాటు చైర్‌పర్సన్ కనీసం సమాధానం చెప్పకపోవడం విమర్శలకు దారి తీసింది.


చైర్‌పర్సన్, మున్సిపల్ అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ వాకౌట్ చేస్తున్న వైసీపీ కౌన్సిల్ సభ్యులు

10 కిలోల గంజాయి స్వాధీనం

పార్వతీపురంటౌన్: పార్వతీపురం రైల్వేస్టేషన్‌లో 10 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు రైల్వే పోలీసు ఇన్‌స్పెక్టర్ ఓ.వెంకటరావు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్వతీపురం రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫాంపై తనిఖీలు చేస్తుండగా ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన బసంత్‌కుమార్ గంజాయి అక్రమ రవాణా చేస్తున్నట్టు గుర్తించి, పట్టుకున్నామని చెప్పారు. ఆయన వద్దగల రూ.50వేలు విలువగల 10 కేజీల గంజాయిని సీజ్ చేసినట్టు చెప్పారు. మాదక ద్రవ్యాల స్మగ్లింగ్ ముఠాలను అదుపులో తీసుకుంటామన్నారు.

సారా విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

కొమరాడ: సారా విక్రయిస్తున్న రాజాన బాజీని కొమరాడ పోలీసులు అరెస్టు చేశారు. సారా విక్రయిస్తున్నాడన్న సమాచారం మేరకు పోలీసులు చేపట్టిన తనిఖీల్లో కోటిపాం గ్రామ సమీపంలో సారా అమ్ముతున్న గుమడ గ్రామానికి చెందిన బాజీని అరెస్టు చేయడంతో పాటు అతని వద్ద నుంచి 100 సారా ప్యాకెట్లును సీజ్ చేయడంతో పాటు కేసు నమోదు చేశామని ఎస్ఐ నీలకంఠం తెలిపారు.

బీజేపీని బలోపేతం చేయాలి

గరుగుబిల్లి: బీజేపీని మండలంలో మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు తమ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి శ్రీనివాసరావు కోరారు. గరుగుబిల్లిలో శనివారం బీజేపీ మండల అధ్యక్షుడు తుమ్మగుంట శంకరరావు అధ్యక్షతన పార్టీ మండల నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు కలిసికట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు సిరియాల శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు పి.గౌరునాయుడు, పి.అశోక్, పార్టీ కొమరాడ మండల అధ్యక్షుడు ద్వారపురెడ్డి సురేష్, పార్వతీపురం మండల అధ్యక్షుడు ముప్పల శంకరరావు, వినోద్‌కుమార్, రవితేజ, హరికృష్ణ, సాయికృష్ణ, తవిటినాయుడు, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరావు

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

పార్వతీపురం రూరల్: ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ మజ్జి శోభారాణి సూచించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఎరువులు సరఫరా చేయాలని కోరారు. రావికోన సర్పంచ్ రామస్వామి రైతుల సమస్యలపై ప్రస్తావించారు. అదే విధంగా పలువురు సభ్యులు మండలంలో తాగునీరు తదితర సమస్యలపై ప్రస్తావించగా వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహ్మద్ అఖీబ్ జావెద్, వైస్ ఎంపీపీలు జగన్నాథం, రవికుమార్‌తో పాటు పలువురు సభ్యులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా మావుడి జన్మదిన వేడుకలు

మక్కువ: స్థానిక పద్మశ్రీ థియేటర్ ఆవరణలో వైసీపీ మండల అధ్యక్షుడు మావుడి రంగునాయుడు జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. వస్త్రదాన కమిటీ ఆధ్వర్యంలో వృద్ధులకు చీరలు, లుంగీలు పంపిణీ చేశారు. శ్రీసాయి వెంకట రైస్‌మిల్లు ఆవరణలో సుమారు మూడు వేల మందికి అన్నదానం చేశారు. 50 మంది యువత రక్తదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపముఖ్యమంత్రి పీడిక రాజన్నదొర పాల్గొని రంగునాయుడుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల ప్రధాన కార్యదర్శి బురిడి చిన్నారావు, కొత్తూరు శంకరరావు, ఆలవాటం శ్రీను, వైసీపీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కేక్ కట్ చేస్తున్న రంగునాయుడు

జ్వరాల నియంత్రణకు చర్యలు

సీతంపేట: దోనుబాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో జ్వరాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ పీవో రాహుల్‌కుమార్‌రెడ్డి వైద్య సిబ్బందిని ఆదేశించారు. శనివారం ఆయన పీహెచ్‌సీని ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రికి రోజుకు ఎంత మంది రోగులు వస్తున్నారు.. సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం మేకవ గ్రామాన్ని సందర్శించి జ్వరాలతో బాధపడుతున్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆ తర్వాత ఆయన నాయకమ్మగూడ, చాపరాయిగూడ గ్రామాల్లోనూ పర్యటించారు. అయితే గ్రామంలో రహదారి నిర్మాణం పూర్తికి నిధులు మంజూరు చేయాలని చాపరాయిగూడ వాసులు పీవోను కోరారు. ఆయన వెంట ఇన్‌చార్జి తహసీల్దార్ ప్రసాదరావు, ఎంపీడీవో గీతాంజలి, దోనుబాయి వైద్యాధికారి భాను ప్రతాప్ తదితరులు ఉన్నారు.

మెరుగైన సేవలు అందించాలి

పార్వతీపురం టౌన్: ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని రెండో అదనపు జిల్లా న్యాయాధికారి ఎస్.దామోధరరావు అన్నారు. శనివారం జిల్లా ఆసుపత్రిలో అందుతున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య సేవలు సక్రమంగా అందించడం వల్ల ప్రజలు ఆరోగ్యంగా జీవిస్తారన్నారు. రోగులకు సకాలంలో వైద్యంతో పాటు, అన్ని సౌకర్యాలు అందేలా చర్యలు చేపట్టాలని సూపరింటెండెంట్ వాగ్దేవిని, ఆర్ఎంవో శ్యామలాదేవికి సూచించారు.

మంచి ప్రవర్తన కలిగి ఉండాలి

పాలకొండ: విపత్కర పరిస్థి తుల్లో కొన్ని తప్పులు చేసి రిమాండ్ ఖైదీలుగా జైలు శిక్ష అనుభవించిన వారు ఇకపై మంచి ప్రవర్తన కలిగి ఉండాలని జూనియర్ సివిల్ కోర్టు న్యాయాధికారి ఎ.రాజ్‌కుమార్ అన్నారు. శనివారం పాలకొండ సబ్‌జైలును సందర్శించి రిమాండ్ ఖైదీలతో మాట్లాడారు. మత్తు పదా ర్థాలకు దూరంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ జైలు సూపరింటెండెంట్ వి.జోగులు, న్యాయవాది ఎం.జగన్మోహన్‌రావు, జైలు వార్డర్ మధుసూధనరావు, సత్యారావు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

జియో నెట్‌వర్క్ సమస్యలు పరిష్కరించాలి

పార్వతీపురం, ఆంధ్రజ్యోతి: గత పది రోజుల నుంచి జియో సేవలు నిలిచిపోయామని సీఐటీయూ జిల్లా కోశాధికారి గొర్లె వెంకటరమణ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం స్థానిక కలెక్టర్ కార్యాలయ ఇన్‌చార్జి ఏవో కె.చంద్రమోహన్‌కు జియో నెట్‌వర్క్ సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రాన్ని అందించారు. సిగ్నల్ సమస్య లేకుండా చర్యలు చేపడతామని వారు హామీనిచ్చారు సీఐటీయూ నాయకులు ఎస్.ఉమామహేశ్వరరావు, బంకురు సూరిబాబు, లక్ష్మణ, చంద్రరావు పాల్గొన్నారు.

ఇష్టంతో కష్టపడితేనే విజయం: కలెక్టర్

పార్వతీపురం టౌన్: ప్రతి విద్యార్థీ లక్ష్య సాధనలో ఇష్టపడి.. కష్టపడితే విజయం సాధ్యమవుతుందని కలెక్టర్ ఎ.శ్యామ్‌ప్రసాద్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో శ్రీవేంకటేశ్వర ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ చలపతిరావు అధ్యక్షతన జరిగిన ఓరియంటేషన్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతిఒక్కరిలో నైపుణ్యం ఉంటుందని, దానిని సక్రమమైన మార్గంలో వినియోగించినప్పుడే ఫలితాన్నిస్తుందన్నారు. జిల్లాలో 125 డిజిటల్ లైబ్రరీలు ప్రారంభించనున్నట్టు తెలిపారు. పోటీ పరీక్షలకు వెళ్లే విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాల న్నారు. ప్రపంచంలో ఉత్తమ విజయాలు సాధించిన వారంతా నూటికి నూరు శాతం శ్రమించిన వారేనని గుర్తుంచుకోవాలన్నారు. అనంతరం స్టూడెంట్ సక్సెస్ సొసైటీ అందజేసిన మెటీరియల్‌ను పోటీ పరీక్షలకు వెళ్లే విద్యార్థులకు కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య యూనివర్సిటీ విశ్రాంత వైస్ చాన్సలర్ ఎం.ముత్యాలనాయుడు, బీఆర్ అంబేడ్కర్ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ వెంకట స్వామినాయుడు, శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ చలపతిరావు, సొసైటీ అధ్యక్ష, ఉపాధ్యక్షులు కె.శంకరరావు, కె.ఆచారి, ఆదినారాయణ పాల్గొన్నారు.


విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

గ్రామీణ విత్తనోత్పత్తిపై శిక్షణ

సీతానగరం: మండలంలోని అంటిపేట, లక్ష్మీపురం గ్రామాల రైతులకు గ్రామీణ విత్తనోత్పత్తిపై శిక్షణ అందిస్తున్నామని జిల్లా వనరుల కేంద్రం సమన్వయకర్త ఆర్.శ్రీనివాస్, సహాయ వ్యవసాయ సంచాలకురాలు భారతి తెలిపారు. ఈ మేరకు వారు శనివారం అంటిపేట గ్రామంలోని వరి పొలాలను సందర్శించారు. వరి నాట్లలో లోపాలను గమనించి రైతులకు సరైన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. మొక్కకు మొక్కకు మధ్య 15 సెంటీమీటర్లు, వరుసల మధ్య 20 సెంటీమీటర్లు ఉండే విధంగా నాట్లు వేసుకోవాలని సూచించారు. ప్రతి రెండు మీటర్లకు 30 సెంటీమీటర్ల ఎడంతో కాలిబాటలు తీసుకోవడం వల్ల గాలి, వెలుతురు బాగా తగిలి పురుగు, తెగుళ్ల తాకిడి తక్కువగా ఉండడమే కాకుండా ఆరోగ్యవంతమైన పంట పండించుకోవచ్చునని తెలియజేశారు. భూసార పరీక్షలు ఆధారంగా ఎరువులు వాడితే దిగుబడులు వస్తాయన్నారు. అలాగే 50 కేజీల డీఏపీ, 10 కేజీల యూరియా, 10 కేజీల పొటాషియం కలిపి పొలంలో నాట్లుకు ముందు వేసుకున్నట్లయితే ఎరువు వినియోగం బాగా పెరుగుతుందని తెలియజేశారు. నాట్లు వేసిన మూడు రోజుల్లోపు కలుపు నివారణలో భాగంగా 80 గ్రాముల పైరాజోసల్పురాన్ గానీ, ప్రిటీలాక్లోర్ 400 మిల్లీమీటర్లు 20 కేజీల పొడి ఇసుకతో కలిపి చల్లాలని మండల వ్యవసాయాధికారి అవినాష్ తెలిపారు. రైతులు విత్తనోత్పత్తి ద్వారా పండించిన పంట మూడు కాలాల పాటు రైతులు విత్తనాలుగా ఉపయోగించుకోవచ్చునని చెప్పారు. కార్యక్రమంలో సహాయ సంచాలకులు శారద, వ్యవసాయ సహాయకులు లావణ్య, వినయ్ పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో నిబంధనలు పాటించాలి

గరుగుబిల్లి: పంచాయతీల పరిధిలో పింఛన్ల పంపిణీ ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్వహించాలని ఎంపీడీవో పి.సూర్యనారాయణ సూచించారు. శనివారం స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో కార్యదర్శులు, వెల్ఫేర్, డిజిటల్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 1న సిబ్బందికి పింఛన్ల పంపిణీకి విధిగా మ్యాపింగ్ చేయాలన్నారు. ఉదయం 6 గంటల నుంచి ఇంటింటికి వెళ్లి పింఛన్ మొత్తాలను అందించాలన్నారు. పింఛన్‌దారులు వలస వెళ్లినట్లయితే సమాచారం అందించి రప్పించాలని సూచించారు. వైద్య సేవలు పొందుతున్న వారికి కొంతమేర వెసులుబాటు కల్పించాలన్నారు. అందుబాటులో లేనివారి మొత్తాలను కార్యాలయానికి జమ చేయాలన్నారు. పంపిణీలో లోపాలు ఉన్నట్లయితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. స్వచ్ఛ సంపద కేంద్రాల ఆవరణలో కాయగూరల పెంపకం చేపట్టాలని, మరమ్మతులకు గురైతే బాగు చేయించాలని ఆయన సూచించారు. మండలంలో గుర్తించిన ఇసుక రేవుల నుంచి నాటుబళ్లపై రవాణా చేస్తున్న వివరాలను సేకరించాలన్నారు. ఈ సమావేశంలో కార్యదర్శులు టి.భాస్కరరావు, ఆర్.శశిభూషణరావు, శ్రీనివాసరావు, జనార్ధన్‌నాయుడు, ప్రవీణ్‌కుమార్, సీహెచ్‌వీ కూర్మినాయుడు, సాయికుమార్, దిలీప్, మన్మథరావు పాల్గొన్నారు.


కార్యదర్శులకు సూచనలు చేస్తున్న ఎంపీడీవో సూర్యనారాయణ

‘ఆదివాసీ దినోత్సవానికి మేం దూరం’

కురుపాం రూరల్: ప్రభుత్వం అధికారికంగా జిల్లా కేంద్రంలో ఈనెల 9వ తేదీన నిర్వహించనున్న ఆదివాసీ దినోత్సవంలో తాము పాల్గొనడం లేదంటూ నీలకంఠాపురం ప్రాంతంలోని పది పంచాయతీల గిరిజన నాయకులు, ప్రజలు శనివారం తీర్మానించారు. ఈసందర్భంగా మాజీ ఎంపీపీ హిమరిక నీలకంఠేశ్వర రావు మాట్లాడుతూ తాము గత కొంతకాలంగా గిరిజన దినోత్సవాన్ని నీలకంఠాపు రం ప్రాంతంలో నిర్వ హించాలని కోరుతున్నా ప్రభుత్వ అధికారుల నుంచి స్పందన లేదన్నారు. దీంతో తాము తమకు చేతనైనంతలో నీలకంఠాపురంలోనే నిర్వహించు కోవడానికి తీర్మానించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీలకంఠాపురం సర్పంచ్ అడ్డాకుల మన్మథరావు, బిడ్డిక అన్నాజీరావు, ఇతర నాయకులు ఇంటికుప్ప ల రామకృష్ణారావు, కిల్లక గణపతి, పది పంచాయతీల ప్రజాప్రతినిధులు, గిరిజనులు పాల్గొన్నారు.

గిరిశిఖర గ్రామాల్లో వైద్యాధికారుల పర్యటన

కురుపాం రూరల్: కీడవాయి, రాము డుగూడ గ్రామాల్లో జ్వర లక్షణాలతో ఉన్న గిరిజనులను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ప్రో గ్రాం అధికారులు టి.జగన్మోహనరావు, పీఎల్ రఘుకుమార్ శనివారం సందర్శించారు. జ్వరపీడి తులకు అందే వైద్యంపై ఆరా తీశారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి శనివారం నీటి స్వచ్ఛతా పరీక్షలు జరపాలని సిబ్బందికి ఆదేశించారు. శాఖల మధ్య సమన్వయంతో రోగ నివారణ చర్యలు చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల ఆరోగ్య పరిస్థితులపై వైద్యులు ప్రజ్ఞ, అభినవ్, అమరసింహారెడ్డిలను అడిగి తెలుసుకున్నారు.


సిబ్బందితో మాట్లాడుతున్న జగన్మోహనరావు

రెవెన్యూ రికార్డుల భద్రతకు సన్నాహాలు

గరుగుబిల్లి: అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ కలెక్టరేట్ ఘటన నేపథ్యంలో మన్యం అధికారులు అప్రమత్తమవుతున్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు జిల్లా పరిధిలోని రెవెన్యూ రికార్డుల భద్రతకు కసరత్తు చేస్తున్నారు. శనివారం గరుగుబిల్లి తహసీల్దార్ కార్యాలయంలో సిబ్బంది అదే పనిలో నిమగ్నమయ్యారు. ఆరేళ్లకు సంబంధించిన రికార్డులను వరుస క్రమంలో ఉంచి.. భద్రపర్చేందుకు చర్యలు చేపడుతున్నారు. త్వరలో సీసీ కెమెరాల ఏర్పాటు చేయనున్నట్లు ఇన్‌చార్జి తహసీల్దార్ జి.సత్యలక్ష్మీకుమార్, ఆర్ఐ ఎం.కృష్ణ, సీనియర్ సహాయకులు రమేష్‌కుమార్ తెలిపారు. గదులను శుభ్రపర్చడంతో పాటు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుక పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. రోజువారీ వివరాలను సంబంధిత ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. ఇదిలా ఉండగా భూపరిపాలన ప్రధాన కమిషనర్ జి.జయలక్ష్మి ఉత్తర్వుల మేరకు ఆరేళ్లకు చెందిన రికార్డులను బయటకు తీసేందుకు పలుచోట్ల సిబ్బంది ఆపసోపాలు పడుతున్నారు.

భద్రతా నియమాలు పాటించండి

జియ్యమ్మవలస: రోడ్డు భద్రతా నియమాలు ప్రతిఒక్కరూ పాటించాలని జిల్లా అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ జి.సత్య నారాయణ అన్నారు. శని వారం చినమేరంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎస్.రమణ అధ్య క్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రమాదాలపై వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ పి.నారాయణరావు, లెక్చరర్లు పాల్గొన్నారు.

ముమ్మర తనిఖీలు

గుమ్మలక్ష్మీపురం/కొమరాడ/కురుపాం రూరల్: మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో జిల్లా పోలీసులు అప్రమత్తమయ్యారు. ఏజెన్సీ గ్రామాల్లో ఎస్‌టీఎఫ్ బలగాలు, బాంబు డిస్పోజల్ టీమ్స్ ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నాయి. ఏజెన్సీ గ్రామాల్లో ఎటువంటి అవాంఛనీయ ఘట నలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. ప్రతి వాహనాన్నీ క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. శనివారం కొమరాడ, గుమ్మలక్ష్మీపురం మండలం ఎల్విన్‌పేటలో వాహన తనిఖీలు చేపట్టారు. రస్తా కుంటుబాయి- గుమ్మలక్ష్మీపుం మధ్య కల్వర్టులు, బ్రిడ్జిలను పరిశీలించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో జరిగే అభివృద్ధి పనులకు సంబంధించి ఎటువంటి యంత్ర పరికరాలు ఉండరాదని ఇంజనీరింగ్ అధికారులకు సమాచారం ఇచ్చారు.

కళాకారులకు ప్రతిభా పురస్కారాలు

ఒడిశా

రాయగడ: వివిధ రంగాల కళాకారులకు ఆగస్టు 4న సాయంత్రం 5 గంటలకు స్థానిక బిజూ పట్నాయక్ ఆడిటోరియంలో ప్రతిభా పురస్కార ప్రదానం చేయనున్నట్టు మజ్జిగౌరి ట్రస్టు వ్యవస్థాపకుడు సంతోష్‌కుమార్ బొచ్చ తెలిపారు. స్థానిక సాయిప్రియ నగర్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. కళారంగంలో ప్రతిభను చాటుతున్న నటులు, గాయకులు, జానపద కళాకారులు, సంగీత కళాకారులు, దర్శకులు, కెమెరామెన్, ఎడిటింగ్ వంటి పలు రంగాల కళాకారులకు ట్రోఫీలు, సర్టిఫికెట్లు అందజేయనున్నామని తెలిపారు. ప్రాంతీయ భాషా సంస్కృతులు, కళలు పెంపొందించే ఉద్దేశంతో రాయగడ టాలెంట్ పేరిట ఈ కార్యక్రమం ప్రారంభించామని ఆయన తెలిపారు.


మాట్లాడుతున్న సంతోష్

క్లుప్తంగా..

నేడు కళాకారుల కార్యవర్గ సమావేశం

గరుగుబిల్లి: తోటపల్లి జట్టు నూతన ట్రస్టు కార్యాలయంలో రాష్ట్ర కళాకారుల సంక్షేమ సంఘ కార్యవర్గ సమావేశం ఆదివారం నిర్వహించనున్నట్టు అధ్యక్షుడు ద్వారపురెడ్డి ధనుంజయరావు తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడారు. కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు. కళాకారులు విధిగా సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు.

బీజేపీ కార్యవర్గ సమావేశం రేపు

పాలకొండ: పాలకొండలో సోమవారం బీజేపీ కార్యవర్గ సమావేశం నిర్వహిస్తున్నట్టు ఆ పార్టీ నగర పంచాయతీ అధ్యక్షుడు చిట్టిబాబు శనివారం తెలిపారు. ఉదయం పది గంటలకు సమావేశం ప్రారంభమవుతుందని చెపాపరు. ముఖ్య నాయకులు హాజరు కావాలని కోరారు.

31న పాలిటెక్నిక్ స్పాట్ అడ్మిషన్లు

జియ్యమ్మవలస: మండలంలో శత్రుచర్ల శశికళాదేవి ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలో ఈనెల 31న స్పాట్ అడ్మిషన్లు నిర్వహించనున్నట్టు ప్రిన్సిపాల్ జి.నరేష్‌బాబు తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ పదోతరగతి ఉత్తీర్ణత చెందివారు, పాలిసెట్ 2024కు హాజరుకాని వారు కూడా స్పాట్ అడ్మిషన్‌కు హాజరుకావచ్చున్నారు. ఆసక్తి గల విద్యార్థులు పాలిసెట్ హాల్ టిక్కెట్, ర్యాంక్ కార్డు, పదో తరగతి మార్కుల జాబితా, టీసీ, స్టడీ సర్టిఫికేట్లు, కుల ధ్రువీకరణ ఒరిజినల్ ధ్రువపత్రాలతో పాటు మూడు సెట్ల జెరాక్స్ కాపీలు తీసుకురావాలన్నారు.

కుప్పకూలిన ఇంటి పైకప్పు

సీతానగరం: ఇటీవల కురిసిన వర్షాలకు మండల కేంద్రంలోని దేవరవీధికి చెందిన ఎస్.లక్ష్మి ఇంటి పైకప్పు శనివారం కూలిపోయింది. విషయం తెలుసుకున్న వీఆర్వో ఘటనా స్థలాన్ని పరిశీలించారు. తమ ఉన్నతాధికారులకు ఈ విషయాన్ని తెలియజేస్తామని ఆయన తెలిపారు.

మొక్కలు నాటిన డీఈవో పగడాలమ్మ

పార్వతీపురం రూరల్: పెదబండపల్లి ఉన్నత పాఠశాలలో డీఈవో పగడాలమ్మ శనివారం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. శిక్షాసప్తాహ్‌లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. మొక్కలను సంరక్షించే బాధ్యత ఏకో క్లబ్ కన్వీనర్ రవికుమార్‌కు అప్పగించారు. హెచ్ఎం చొక్కా ప్రసాద్, ఉపాధ్యాయులు అమరాపు సూర్యనారాయణ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. **కురుపాం:** ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని ఎంఈవో ఎన్.సత్యనారాయణ కోరారు. శనివారం స్థానిక శివ్వన్నపేట పాఠశాల ఆవరణలో ఎస్ సొసైటీ అధ్యక్షుడు షేక్ గౌస్ ఆధ్వర్యంలో ఆయన మొక్కలు నాటారు.

ఎన్‌డీఏ ప్రభుత్వంతో సమస్యల పరిష్కారం

భామిని: ఎన్‌డీఏ ప్రభుత్వంతో ప్రజా సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని తోటపల్లి మాజీ చైర్మన్ నిమ్మక పాండురంగ తెలిపారు. శనివారం భామిని వచ్చిన ఆయన స్థానిక టీడీపీ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి సానుకూలంగా ఉందన్నారు. అమరావతి రాజధాని కోసం రూ.15వేల కోట్లు మంజూరు చేయడం శుభపరిణామం అన్నారు. పలువురు నాయకులు దీనిపై స్పందిస్తూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు జగదీశ్వరరావు, కృష్ణచంద్రదొర, రాజేష్, సత్యనారాయణ, కె.రాజేష్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.